# దరఖాస్తుల ఆహ్వానం

విజయవాడ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ఆరు ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో 10 అంగన్వాడీ కార్యకర్తలు, 141 ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారిత అధికారి రుక్సానా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ అర్బన్, విజయవాడ రూరల్, మైలవరం, చిలకల్లు, నందిగామ, తిరువూరు అంగన్వాడీల్లో ఖాళీలు ఉన్నట్టు ఆమె తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఫిబ్రవరి ఐదో తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు. అంగన్వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాలలోపు ఉండి, 10వ తరగతి ఉత్తీర్ణత పొంది, స్థానిక వివాహిత మహిళలై ఉండాలని సూచించారు. వివరాల కోసం సంబంధిత ఐసీడీఎస్ కార్యాలయం అధికారులను సంప్రదించాలన్నారు.